వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 12 ఏప్రిల్ 2025



ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణం వేదికపై కళ్యాణ క్రతువు దృశ్యం



భక్తులకు మాంగల్యం చూపుతున్న పురోహితుడు





పట్టు వస్త్రాలు తీసుకు వెళుతున్న సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు



కళ్యాణ వేదిక పై ఆకర్షణగా నిలిచిన వైకుంఠ వాసుని విగ్రహం

# కళ్యాణం ...కమనీయం...

**రాష్ట్రంలో రామరాజ్యం స్థాపిస్తాం**
**ఒంటిమిట్ట రామాలయంలో భక్తులకు అన్నదానం**
**పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్న**
**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**
పురాణాలలో సీతారాముల కళ్యాణం ఎంత వైభవంగా జరిగిందో ప్రజలకు తెలియదు కానీ ఆంధ్ర అయోధ్య ఒంటిమిట్టలో జరిగిన సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా చరిత్రలో నిలిచిపోయేలా జరిగింది. కళ్యాణ వేదికను చూడ ముచ్చటగా అలంకరించారు. ఎక్కడ చూసిన రామనామస్మరణే ఒంటిమిట్ట అంతా రామమయం అయిపోయింది. సీతారాముల కళ్యాణం రాత్రి 7:30గంటలకు ప్రారంభమైంది. అంతకుముందే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమానంలో కడపకు చేరుకొని రోడ్డుమార్గాన ఒంటిమిట్టకు వచ్చారు. సీతారాముల కళ్యాణానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తన సతీమణి భువనేశ్వరితో కలిసి సమర్పించారు. సీఎంకు ఒంటిమిట్ట రామాలయంలో ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడు, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, టిటిడి ఈఓ శ్యామలా రావు, కడప కలెక్టర్ శ్రీధర్ చెరుకూరిలు స్వాగతం పలికారు. గర్భాలయంలో పూజల అనంతరం కళ్యాణవేదిక వద్దకు చేరుకున్నారు. కళ్యాణ వేదికపై సీతారాముల కళ్యాణ ఘతువు ప్రారంభం అయిన వెంటనే వేలాదిగా తరలివచ్చిన భక్త జనంతో శ్రీరామ నామం మార్మోగింది. గణపతి పూజతో సీతరాము ల కళ్యానానికి శ్రీకారం చుట్టారు. విశ్వక్ సేన పూజతో కళ్యాణ ఘతువుకు శ్రీకారం చుట్టారు. పుణ్యాహ వచనం చేశారు. అనంతరం రక్షా బంధణ కార్యక్రమాన్ని వేదమంత్రోఛ్చారణ మధ్య నిర్వహించారు. అనంతరం కన్యాదానం కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం మహా మాంగళ్య పూజ నిర్వహించారు. సావధాన, లక్ష్మి నారాయణ సావధాన, శుభలగ్నే, శుభ ముహూర్తే సావధాన, లక్ష్మీ నారాయణభ్యోణ సావధాన అంటూ వేదమంత్రాల సాక్షిగా సీతమ్మ తల్లికి వేద పండితులు మాంగళ్యధారణ చేశారు. మాంగళ్య ధారణ సమయంలో వేలాదిగా తరలివచ్చిన భక్త జనం జై..శ్రీరామ్ అంటూ నినదించారు. రామనామ స్మరణతో, గోవిందనామ స్మరణతో సీతారాముల కళ్యాణ వేదిక మారుమోగింది. అనంతరం శాస్త్రోక్తంగా ముత్యాల తలంబ్రాల కార్యక్రమం జరిగింది. సీతారాముల చంద్రులకు వేదపండితులు పూలమాలలు మార్చి కళ్యాణ క్రతువును పూర్తి చేశారు. అనంతరం కళ్యాణ వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ శ్రీ రాముని శేశ సాక్షిగా రాష్ట్రంలో రామరాజ్యం స్థాపించాలన్నదే తన లక్ష్యం అన్నారు. ప్రజల ఆశీస్సులతో రామరాజ్యం స్థాపించేందుకు సంకల్పంతో ముందుకు వెళాతానన్నారు. ఒంటిమిట్ట పుణ్యక్షేత్రం తిరుమల లాగ అన్నదాన కార్యక్రమాన్ని చేపడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడు, అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు, పొలీట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసుల రెడ్డి(వాసు), ఎమ్మెల్యేలు ఆర్.మాధవి రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, పుత్తా చైతన్యరెడ్డి, వరదరాజుల రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, టీటీడీ పాలకమండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ఇంకా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో శ్రీసీతారామలక్ష్మణులకు 6.60కోట్లతో స్వర్ణ కిరీటాలు బహుకరించిన పెన్నా సిమెంంట్స్

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**
ఒంటిమిట్టలో శ్రీ సీతారామ లక్ష్మణులకు రూ.6.60 కోట్ల విలువైన వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలు పెన్నా సిమెంట్స్ అధినేత పి.ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులు విరాళంగా అందించారు.నూతనంగా 7 కేజీల బంగారంతో తయారు చేసిన 3 స్వర్ణ కిరీటాలను ఆలయంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు,ఈవో జె. శ్యామలరావులకు దాత అందించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి, కిరీటాలను సీతారామ లక్ష్మణులకు అలంకరించారు. అనంతరం ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ వేద పండితులు వేద ఆశీర్వచనం ఇచ్చారు.



స్వర్ణ కిరీటాలను టిటిడి చైర్మన్,ఈవోలకు అందజేస్తున్న పెన్నార్ సిమెంట్స్ ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులు

## అర్హులైన పేద మైనార్టీలందరికీ ప్రభుత్వ పథకాలు

**ఈద్గాలో శాశ్విత నీటి సమస్య పరిష్కరించిన మంత్రి**
**ఈద్గాకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు**
**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**
నియోజకవర్గంలో ఉన్న అర్హులైన పేద మైనార్టీలందరికీ రేషన్ కార్డులు, ఇల్లు, పెన్షన్ లు మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణం, పాత రాయచోటిలోని పాత ఈద్గా నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బోరుకు మోటార్ బిగించి ఈద్గాలో నీటి సమస్య పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజకవర్గాలలో కెల్లా రాయచోటి నియోజకవర్గంలో ఎక్కువ మంది మైనార్టీ సోదరులు నివసిస్తున్నారని ఇలాంటి మన రాయచోటి నియోజకవర్గంలోని మైనార్టీలందరికీ ప్రభుత్వపరంగా అందాల్సిన పథకాలన్నీ వారి ముంగిటకు తీసుకెళ్లి మైనార్టీల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అతి పురాతనమైన ఈద్గా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈద్గా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. రాయచోటి పట్టణంలో 75 నుంచి 80 శాతం మంది ముస్లింలు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారని అలాంటి వారందరికీ ప్రభుత్వ పరంగా అందాల్సిన పథకాలన్నీ వారికి అందజేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో అర్హులైన పేదలకు ఎవరికి ఇల్లు దక్కలేదని నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రతి ఒక్కరు ఇల్లు మంజూరు చేయాలని అర్జీలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని నిజమైన పేదలందరికీ ఈ ప్రభుత్వంలో ఇంటి స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రేషన్ కార్డుల సమస్య కూడా పరిష్కరించడం జరుగుతుందన్నారు. చిన్నమండెం హెడ్ క్వార్టర్ నందు ఉన్న పాత మసీదు నందు చిన్న ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు వచ్చే మే, జూన్ మాసంలో శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రాయచోటి నియోజకవర్గంలోని హిందూ, ముస్లింలు కలిసిమెలిసి జీవించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని అల్లాను ప్రార్థించడం జరిగిందన్నారు. అనంతరం ఈద్గా నందు మంత్రి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మత పెద్దలు,టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.









## ప్రజలకు అటవీ శాఖ అధికారుల విన్నపం



రైల్వే కోడూరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త...

అన్నమయ్య జిల్లా డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ మరియు సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ కోడూరు వారి ఆదేశాల మేరకు కోడూరు అటవీ సమీపంలోని గ్రామ ప్రజలకు అటవీ జంతువుల నుండి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం అన్ని సమీప గ్రామ ప్రజలు అడవిలోనికి అక్రమంగా ప్రవేశించి అడవి జంతువుల స్వేచ్ఛకు భంగం కలిగించి వాటి ద్వారా మీ ప్రాణాల మీదకు ప్రమాదం చేసుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరుగుతున్నద నే అధికారులు వివరించారు ముఖ్యంగా అడవులను అడవులను అటవీ సంపదను అడవుల సంరక్షణ మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ గుర్తించి అటవీ సంరక్షణలో అందరూ పాలు పొందాలని రైల్వే కోడూరు రేంజర్ శ్యాంసుందర్ తెలిపారు ఈ కార్యక్రమంలో నగేష్ నాయక్ కోడూరు రేంజ్ మరియు ప్రొటెక్షన్ వాచర్స్ పాల్గొన్నారు ఈ సందర్భంగా బాలాజీ నగర్ శివాజీ నగర్ ఇందిరానగర్ తిరుగుదుపల్లి తదితర కోడూరు రేంజ్ పరిధిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## ఆదర్శప్రాయులు జ్యోతిరావు పూలే

రైల్వేకోడూరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త...



బడుగు బలహీన వర్గాల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తత్వవేత్త నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని రైల్వేకోడూరు వైసీపీ సీనియర్ నాయకులు ఉప మండల అధ్యక్షులు రామిరెడ్డి ద్వజారెడ్డి అన్నారు శుక్రవారం రైల్వే కోడూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించి బడుగుల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని బడుగు బలహీన వర్గాలకు దేవునితో సమానంగా కొనియాడ బడినారని రామిరెడ్డి ద్వజారెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు నాయిని హరికృష్ణ రెడ్డి రామకృష్ణ ఆనాల చెంగల్రెడ్డి దొమ్మరాజు సుబ్రమణ్యం రాజు, మండల నాగేంద్ర మల్లికార్జున ఇనమాల మహేష్, కరీముల్లా, రత్నయ్య, సుబ్బరాయుడు కొర్లకుంట శంకర లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

మదనపల్లె, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అవినీతికి పాల్పడుతున్న రెవెన్యూ అధికారుల పై చర్యలు తీసుకోవాలని బివైఎస్ అధ్యక్షులు పునిత్ డిమాండ్ చేశారు. శుక్రవారం అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న విఆర్ఓపై తక్షణం చర్యలు తీసుకోవాలని బి వైఎస్ ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పునిత్ మాట్లాడుతూ విఆర్ఓ తహశీల్దార్ కార్యాలయంలో ఏళ్ళ తరబడి పాతుకుపోయి పెద్దఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఇతనిపై శాఖాపరమైన విచారణ నిర్వహించి వాస్తవాలను నిగ్గుతేల్చాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి విఆర్ఓపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బహుజన సేన నాయకులు సురేష్, ఆది,హరి, శ్రీనివాసులు, వినయ్, ద్వారక తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు అందజేత



కార్మికులకు పనిముట్లు అందజేస్తున్న దృశ్యం

మదనపల్లె, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతిలు పనిముట్లును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్‌కుమార్ మాట్లాడుతూ రెండేళ్ళుగా పెండింగ్‌లో ఉన్న నూనె, సోపులు, పాదరక్షలు, రెండు జతల బట్టల కోసం ఎన్నో పోరాటాలు నిర్వహిస్తే ప్రస్తుత ఛైర్‌పర్సన్ ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రూపేష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు వెంకటసుబ్బయ్య, వేణుగోపాల్, యూనియన్ నాయకులు నాగరాజు, వృద్వీరాజ్, ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనం, అస్పృశ్యత కోసం పోరాడిన సంస్కర్త పూలే

పులివెందుల, ఏప్రిల్ 11,ప్రభాత వార్త:



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మహాత్మా జ్యోతి రావు పూలే గొప్ప సంఘ సంస్కర్త, సామాజిక విప్లవ కారుడని మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణం లోని జగన్ క్యాంపు కార్యాలయం నందు స్థానిక నాయకులతో కలిసి జ్యోతి రావు పూలే 198 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ 175 సంవత్సరాల క్రితం సమాజం లో అంటరానితనం, అస్పృశ్యత ఎక్కువగా వున్న రోజుల్లోనే వాటి నిర్మూలన కోసం పూలే నిర్విరామ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, నూర్ బాస్ రాష్ట్ర అధ్యక్షులు రసూల్, వాల్మీకి సంఘ నాయకులు నారాయణ స్వామి, బూత్ కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్ర మోళి, జిల్లా కార్యదర్శి కోళ్ల భాస్కర్,మధు, సోఫాల వీరా, కనక, సూరి, మూర్తి, కౌన్సిలర్లు ఖాదర్, రాజేశ్వరి, కాంతమ్మ, గండి రాము పురుషోత్తం, కోఆప్షన్ చంద్రమోళి నాయకులు శ్రీనివాస రెడ్డి, ఫక్రుద్దీన్, రమేష్,మల్లికార్జున రెడ్డి,మస్తాన్ వైస్ ఎం. పి పి విశ్వనాథ్ రెడ్డి, మారుతీ రెడ్డి, నరసారెడ్డి, బ్యాటరీ ప్రసాద్, భాస్కర్ రెడ్డి నట్టు శేఖర్,టీ బాషా,హరి, సంపత్, శ్రీరాములు,కుళ్లాయప్ప, పవన్, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణం సీజ్ చేసిన అధికారులు.

గోపవరం, ఏప్రిల్ 11, ప్రభాత వార్త



గోపవరం మండలం శీలం వారి పల్లె చౌక దుకాణం 1112002 ను ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా షాపులో 4897 కేజీలు బియ్యం, 128 కేజీల చక్కెర తక్కువ ఉండడంతో షాపును సీజ్ చేసినట్లు వారు తెలిపారు. బద్వేల్ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ శివ శంకర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ గీత ప్రసాద్ రెడ్డి. ఉన్నారు.

## వసతి గృహం నిర్మాణాలను పరిశీలన

కలకడ ఏప్రిల్ 11 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన కలకడ లో ఉన్న ఆదర్శ పాఠశాలకు అనుసంధానంగా నిర్వహిస్తున్న వసతి గృహ నిర్మాణాన్ని ఎంపీడీవో అబ్దుల్ రహీం పరిశీలించారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో చదువుతున్న బాలికల కోసం నిర్మిస్తున్న వసతి గృహ నిర్మాణాలను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చినట్టు తెలిపారు. నిర్మాణాలను నాణ్యతతో నిర్మించాలని సూచించినట్లు తెలిపారు వసతి గృహ గోడలను పటిష్టంగా నిర్మించాలని దానికి ఏర్పాటు చేస్తున్న తలుపులు మంచి గట్టి కోయతో తయారు చేయాలని సూచించినట్టు తెలిపారు.అలాగే వసతి గృహానికి ప్రహరీ గోడ లేనందున ప్రిన్సిపాల్ మలం షావలి, స్కూల్ కమిటీ చైర్మన్ రమేష్ నాయుడులు, ఎంపీడీవోకు ప్రహరీ గోడ నిర్మాణాల కోసం వినతిపత్రం సమర్పించినట్లు తెలియజేశారు.అదేవిధంగా పాఠశాలలో నీటి ఎద్దడి ఉన్నట్లు ప్రిన్సిపాల్, చైర్మన్ లు తెలపడంతో నూతన బోరుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని వచ్చే కొద్ది రోజుల్లో బోరు వేయించి నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మునీంద్ర నాయక్, పి ఆర్ ఏ ఈ రూప్ సాగర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సమరసింహారెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక యుగ వైతాళికుడు పూలే

పీలేరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త :



నివాళులర్పిస్తున్న నాయకులు

భారతదేశ ఆధునిక యుగ వైతాళికుడు, దేశ ప్రప్రథమ సామాజిక తత్వవేత్త, గాంధీ కంటే ముందే మహాత్ముడిగా జన నీరాజనాలందుకున్న విశిష్ట మూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎద్దుల మహేష్ తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా బీసీ హక్కుల పోరాట సమితి, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు సంయుక్తంగా శుక్రవారం పీలేరులోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు సుధారాణి, ఎస్ఎస్ మణి, జి. రఫీ (స్పోర్ట్స్), చింతకాయల చైతు, అబ్బవరం సురేష్ ,శివకుమార్, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ముల్లంగి కృష్ణయ్య, పల్లెపాగు హరినాథ, ముల్లంగి గురవయ్య, సురేంద్ర, వీరయ్య దళిత నేత సదాశివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మాల మహానాడు రాష్ట్ర నాయకులు తుమ్మల ధరణి కుమార్, మల్లికార్జున, బీసీ హక్కుల పోరాట సమితి నాయకురాలు సుధారాణి, ఆటో వర్కర్స్ యూనియన రాష్ట్ర నాయకులు బోదే షావలి తదితరులు కూడా జ్యోతీరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఎన్ఎస్యుఐ రాష్ట్ర నాయకులు అమృత తేజ ఆధ్వర్యంలోను విద్యార్థులు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

వాల్మీకిపురం ఏప్రిల్ 11 ప్రభాతవార్త :



వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం వాల్మీకిపురం బిజెపి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బిజెపి నాయకులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బడిన వర్గాల అభివృద్ధికి పూలే కృషి చేశారని అంటరానితనం నిర్మూలన, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని విద్యను అభ్యసించాలని ఎన్నో చైతన్య కార్యక్రమాలు ఆయన చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ ,ప్రధాన కార్యదర్శి విష్ణు చైతన్య పట్టణ టిడిపి అధ్యక్షుడు డిష్ షఫీ , మండల బిజెపి నాయకులు గోవిందరాజు, రెడ్డిశేఖర్, టిడిపి యువ నాయకులు సిద్దిక్,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికలు 38 మంది ఎంపిక

పీలేరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త :



విద్యార్థులతో కళాశాల నిర్వాహకులు

పీలేరు మార్గదర్శి డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రాంగణ ఎన్నిక 38 మంది ఉద్యోగాల కోసం అర్హత సాధించారని ఆ కళాశాల కరస్పాండెంట్ కె. నాగార్జున రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మార్గదర్శి డిగ్రీ కళాశాలలో ప్రముఖ కంపెనీలైన మారుతి సుజుకి, జపాన్ కంపెనీ డైకాన్, ఆల్టిస్ట్ నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్లకు 92 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 38 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కె. నాగార్జున రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్. చంద్రశేఖర్ నాయుడు, డైరెక్టర్లు ఎం. లోకేశ్వర రెడ్డి, ఎస్. చంద్రశేఖర్, ఆర్. సుధానంద రెడ్డి, పి. జనార్ధన రెడ్డి, అధ్యాపకులు వారిని అభినందిం చారు.

## ఆర్థిక అక్ష రాష్యత పై అవగాహన సదస్సు

సుండుపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మండల సమాఖ్య కార్యాలయంలో రాయలసీమ హరిజన గిరిజన మైనార్టీ వెనుకబడిన తరగతుల సంస్థ కోఆర్డినేటర్ ముబారక్ ఆధ్వర్యంలో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో ఆర్థిక అక్షరాస్యత ప్రోగ్రాం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగు యానిమేటర్స్ ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలని ప్రతి ఒక్క గ్రూపు సభ్యురాలికి తెలియపరచవలసిందిగా యానిమేటర్స్ కు తెలియజేయడమైనది. అలాగే సైబర్ నేరాల గురించి తెలియజేస్తూ ఆన్లైన్ మోసాలను అరికట్టేం దుకు ప్రతి ఒక్కరు వారి బ్యాంకుల ఖాతా విషయాలను ఇతరులకు తెలియజే యకుండా జాగ్రత్తపడాలన్నారు. బీమా పథకాల గురించి తెలియజేశారు. బీమా చేసుకుంటే కుటుంబం మొత్తం ధీమాగా బ్రతకవచ్చని తెలిపారు. బీమా పథకాల గురించి కళా జాతర కళాకారులచే పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి నాయక్, ఏపీ ఎం శ్రీనివాసులు, ఓబులేసు సంస్థ ప్రతినిధులు ఎం బాబు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

ప్రొద్దుటూరు రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులు పూలే దంపతులని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలు స్థానిక పూలే సర్కిల్ దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట కృష్ణయ్య యాదవ్, గౌరవ సలహాదారులు నాగమల్ల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు దేవానంద్, ఈడెం లక్ష్మీనారాయణ, నాగమల్ల విశ్వ ప్రసాద్, లెక్చరర్ వెంకటరాముడు తదితర నాయకులు ప్రసంగిస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులు పూలే దంపతులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మేకల సుబ్బరామయ్య యాదవ్, సుబ్బరాజు, మాడిశెట్టి ప్రతాప్, దొంతు రామయ్య గౌడ్, భాస్కర్ గౌడ్, సంగటి రవీంద్ర యాదవ్, పెద్దన్న యాదవ్, సారుకోళ్ల వెంకటరమణ, ఇల్లూరు ఓబులేసు పాల్గొన్నారు.

## ఆదర్శ ఉద్యోగులకు అభినందన కార్యక్రమం

పీలేరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



ఉత్తమ డ్రైవర్లకు చెక్కులు అందిస్తున్న డిఎం నిర్మల

పీలేరు ఆర్టీసీ ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ గ్యారేజీలో జరిగిన కార్యక్రమంలో డిపో మేనేజర్ నిర్మల 2025 మార్చి నెలలో అత్యధిక కేయంపియల్ సాధించి తమ ప్రతిభచాటుకున్నన్న డ్రైవర్లు ఎంఆర్ మూర్తికి రూ.500లు, మరో డ్రైవర్ వి. సిద్దయ్యకురూ. 300లు బహుమతిగా చెక్కులను అందజేశారు. ఎంఆర్ మూర్తి 147 లీటర్ల డీజిల్ పొదుపు చేసి ప్రథమ బహుమతిని, 123 లీటర్ల డీజిల్ పొదుపు చేసిన మరో డ్రైవర్ వి సిద్దయ్య ద్వితీయ బహుమతిని అందుకున్నారు. డ్రైవర్లు, కండక్టర్లను ఉద్దేశించి డిఎం మాట్లాడుతూ ప్రమాద రహిత, ఇంధన పొదుపు, ఆదాయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అలాగే అత్యధిక ఈపీకే సాధించి డిపో ఆర్థిక అభివృద్ధికి ప్రతి ఉద్యోగి సహకరించాలని డిఎం కోరారు. గ్యారేజ్ స్టాప్ కు ఫ్రీ బ్రేక్డౌన్ల గురించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్యారేజ్ ఇంచార్జి, సూపర్ వైజర్స్, అసోసియేషన్ లీడర్స్, డ్రైవర్స్, కండక్టర్స్ పాల్గొన్నారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

దువ్వూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



సమాజంలోని బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, బాలికల విద్యాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే అని నాయకులు నాగరాజు, అజయ్‌బాబులు అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే 199వ జయంతి వేడుకల సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాలకు విద్యనేర్పడం, కుల నిర్మూళన, అంటరానితనంతో పాటు మహిళల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. సామాజిక సంస్కరణల ఉద్యమంలో భాగంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డకు శ్రేష్టం

దువ్వూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



మహిళలు కాన్పు అయిన వెంటనే ఆరు నెల ల పాటు బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం శ్రేష్టం అని ఐసీడీఎస్ సీడీపీఓ సావిత్రమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సంగటిదిమ్మాయి పల్లె, దువ్వూరు అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సంధర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. 1000రోజుల సంరక్షణలో భాగంగా గర్భస్త్ర దశ నుండి రెండు సంవత్సరాల బిడ్డ వరకు పౌష్టికాహారంతో పాటు ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. 18సంవత్సరాల తర్వాతనే ఆడ పిల్లలను వివాహం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 35బస్తాల బియ్యం స్వాధీనం

దువ్వూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించి 35బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి..కానగూడూరు గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్నారని సమాచారం రావడంతో ప్రొద్దుటూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటి తహసీల్దార్ మల్లికార్జున, శివన్న, బాల గంగయ్యలు దాడులు నిర్వహించి 35బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలోని నీళ్ల ట్యాంక్ సమీపంలో వీటిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వాటిని తూకం వేయగా 1750కేజీలు ఉన్నాయని, వీటి విలువ సుమారు 80వేలు ఉంటుందన్నారు. ఈ కేసులో కానగూడూరు గ్రామానికి చెందిన సుబ్రమణ్యం అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆధ్వర్యంలో ప్రొద్దుటూరుకు తరలించారు.

## సామాజిక సంస్కర్త పూలే

వేంపల్లి ఏప్రిల్ 11: (ప్రభాత వార్త)




గొప్ప సామాజిక సంస్కర్త జ్యోతీ రావు పూలే అని జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ అన్నారు.శుక్రవారం జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని తన కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ భరత మాత ముద్దు బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే అని కొనియా డారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు చెన్న క్రిష్ణా రెడ్డి, వెంకట రమణ, నారాయణ, లక్ష్మీ నారాయణ రెడ్డి, రమేష్ రెడ్డి, ఆది మాజీ జడ్‌పిటిసి జయచంద్ర, గంగులయ్య పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లి లో గల శ్రీ శ్రీ ఆది చెన్నకేశవ స్వామి వారీ బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం అభిషేకము, హోమం నిర్వహించారు. రాత్రికి శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ ఆది చెన్నకేశవ స్వామి వారు మంగళ వాయిద్యాల నడుమ వీధుల్లో విహారం శ్రీ వారికి అమ్మవార్లకు పుష్ప మాలికలు, స్వర్ణాభరణాలతో అలంకరించిన వేద పండితులు అలంకరించారు .మంగళ వాయిద్యాల నడుమ వీధుల్లో కోలాహలంగా హనుమంతు వాహన సేవ ఘనంగా నిర్వహించారు. భక్తులు అడుగడుగునా స్వామివారికి టెంకాయలు కొట్టి తమ భక్తుని చాటుకున్నారు

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

సంబేపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త



అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం "సత్య శోధక సమాజం" ను స్థాపించి, సమాజంలో కులవ్యవస్థ ను, అంటరానితనమును నిర్మూలించడానికి తన జీవితం మొత్తాన్ని అంకితం చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చెముదూరు దిలీప్ కుమార్ అన్నారు. శుక్రవారం పాఠశాల లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దిలీప్ మాట్లాడుతూ... స్త్రీలు చదువుకోవాలనీ, అప్పుడే వారి యొక్క స్థితిగతులు మారుతాయని విశ్వసించిన ఆయన తన భార్య అయిన సావిత్రి బాయి పూలేను బాగా చదివించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిని చేసి,స్త్రీ విద్య యొక్కప్రాధాన్యతను, గొప్పతనాన్ని ఆ రోజుల్లోనే ప్రపంచానికి చాటిన గొప్ప సామాజిక వేత్త జ్యోతీ రావు పూలే అన్నారు. ఉపాధ్యాయులు అందరూ కూడా మహాత్మా జ్యోతీ రావు పూలే గురించి మాట్లాడారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి సర్వే చేయాలి

బద్వేల్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె మండలం అనంతరాజపురం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం నందు జరుగు ఆరోగ్య కార్యక్రమమైన ప్రధాన మంత్రి జనని యోజన మరియు సంక్రమణ సంక్రమణ వ్యాధులు సర్వే రాష్ట్రీయ బాలుర సురక్ష కార్యక్రమము, ఫ్రైడే డ్రై డే పర్యవేక్షించడమైనది, ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య మాట్లాడుతూ 18 సంవత్సరాల పైబడిన ప్రతి వ్యక్తికి సంక్రమణ అసంక్రమణ వ్యాధులకు పరీక్షలు జరిపి అనారోగ్య అనగా బీపీ,షుగర్,క్యాన్సర్ సంబంధించిన లక్షణాలు ఉన్నట్లయితే పై అధికారులకు తెలియజేసి సరైన సమయంలో వైద్యము అందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొనడం అయినది. అదే విధంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులందరికీ కూడా స్క్రీనింగ్ జరిపించి ఏదైనా అనారోగ్య రీత్యా బాధపడుతూ ఉంటే వారిని పై ఆస్పత్రులకు తెలియజేయ జేసి వైద్యం ఇప్పించవలసిన ఆవశ్యకతగా ఉన్నది, లార్వాను మరియు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమల ద్వారా వచ్చు అంటువ్యాధులు అయినటువంటి డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా జ్వరాలను నివారించవలసిన ఆవశ్యకత ఉన్నదని పేర్కొనడమైనది. పై కార్యక్రమములన్నిటిని ఆరోగ్య విద్య ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం అయినది, ఈ కార్యక్రమం నందు కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ శిరీష ఏఎన్ఎం శ్రీవాణి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన ఉరుసు మహోత్సవం

### నేడు గంధం... రేపు ఉరుసు...

కమలాపురం ఏప్రిల్ 11 ప్రభాతవార్త .

పట్టణంలో వెలసి దర్గా ఏగఫారియా, ఖాదరియా ఉరుసు మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. దర్గా పీఠాధిపతి (ముతవల్లి), సజ్జాద్ ఏ నషీన్ మహమ్మద్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రి ఆధ్వర్యంలో, అశేష భక్త జన సందోహం నడుమ శుక్రవారం సాయంత్రం ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. గంధం ఇంటి నుంచి ప్రత్యేకంగా అలంకరించిన చాందినిలో నషాన్ జెండాను ఊరేగింపుగా తీసుకు వచ్చారు. జెండా ఊరేగింపు తాళిం, మార్కెట్, చౌక్ సెంటర్ మీదుగా పెద్ద దర్గాకు చేరుకుంది. ఊరేగింపులో ప్రత్యేక దప్పు కళాకారుల వాయిద్యాల నడుమ యువత వివిధ రకాల నృత్యాలు చేశారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున గఫార్ షా ఖాద్రి, దస్తగిరిషా ఖాద్రి, మోలానా మౌల్వి మొహిద్దీన్ షా ఖాద్రి, హాజీ హజరత్ జహీరుద్దీన్ షా ఖాద్రిల మజార్లపై పూల చాదర్లు సమర్పించారు. ప్రత్యేక ఫాతెహా చేశారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

## వంట గ్యాస్ సిలిండర్‌కు వర్ధంతి

వేంపల్లి: ఏప్రిల్ 11 (ప్రభాత వార్త):



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస పై సిలిండర్‌కు 50 రూపాయలు పెంచినందుకు నిరసనగా శుక్రవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు వంట గ్యాస్ సిలిండర్‌కు వర్ధంతి జరిపారు. ఈ సందర్భంగా రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వానికి వంట గ్యాస్ ధర పెంచడం పరిపాటి అయిందన్నారు. పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించు కోవాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, పెండ్లిమర్రి మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా,డాక్టర్ సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రి,నాగరాజు,లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 16 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

రాజుపాళెం,ఏప్రిల్ 11,ప్రభాతవార్త.

మండల పరిధిలోని వాసుదేవపురం గ్రామంలో శుక్రవారం రాత్రి అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యంను సివిల్‌సప్లై,విజిలెన్సు అధికారులు దాడులు చేసి 16 క్వింటాళ్ళ 45 కేజిల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకొని వేల్పులనరేంద్ర అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసును నమోదు చేశారు.ఈదాడులలో సివిల్ సప్లై డిప్యూటి తాసిల్దార్ మల్లికార్జున,ఫుడ్ఇన్స్‌పెక్టర్ మహీంద్రనాధరెడ్డి,విజిలెన్సు సిఐ శివన్న, ఏఎ బాలగంగాధర్,విఆర్ఓ రాజశేఖరరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి లక్షయ పుష్పార్చన

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 11 ప్రభాత వార్త:

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానం యందు శుక్రవారం వైశ్య కుల గురువు అయినటువంటి హల్దిపూర్ పూజ్యశ్రీ శ్రీ శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ వారి ఆధ్వర్యంలో 102 మంది ఆర్యవైశ్యులచే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి లక్ష పుష్పార్చన పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు మరియు భక్తాదులు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్ర బాబు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు,సహాయ కార్యదర్శి మురికి సుబ్రహ్మణ్యం, కోశాధికారి మిట్టా శంకర్ బాబు ఏర్పాట్లను పర్యవేక్షించి భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు.



## దేవాదాయ శాఖ మంత్రికి వేదపండితుల ఆశీర్వాచనం

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

కల్యాణ మహోత్సవానికి విచ్చేసిన దేవాదాశాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి బద్వేల్ మీదుగా ఒంటిమిట్టకు వెళుతూ బద్వేలు నియోజకవర్గ టిడిపి రితేష్ రెడ్డి స్వగృహానికి విచ్చేసారు. మంత్రి ఆనం తో పాటు టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి కి, జిల్లా ఏసి మల్లికార్జున ప్రసాద్ ఆధ్వర్యంలో వేద పండితులు రమేష్ శర్మ, రాజస్వామి లు ఆశీర్వచనం చేశారు. అనంతరం మంత్రి ఆనం నారాయణరెడ్డి తోపాటు పలువురు నాయకులు ఒంటిమిట్టకు తరలి వెళ్లారు.

# జ్యోతిరావుపూలే ఆశయాలను నెరవేర్చుదాం

మదనపల్లె, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

జ్యోతిరావుపూలే ఆశయాలను నెరవేర్చుదామంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నీరుగట్టువారిపల్లెలోని మార్కెట్‌యార్డు వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత జ్యోతిరావును ఆదర్శంగా తీసుకోవాలని, సమాజాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. పట్టణంలోని మున్సిపల్ పాఠశాలల్లోని ఓ పాఠశాలకు జ్యోతిరావుపూలే పేరుతో నామకరణం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం కేక్‌కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బెంగుళూరు రోడ్డులోని న్యూ అంబేద్కర్ సర్కిల్ వద్ద బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో 198వ పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సమాజాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆర్టీసి బస్టాండు సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బివైఎస్ అధ్యక్షులు పునిత్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్



పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు ఆధ్వర్యంలో జ్యోతిరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలు హాజరై పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త



జాతీయ బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంస్థ అయిన బీసీ సమాఖ్య ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ సోమా లక్ష్మీ నరసయ్య తోపాటు పనిక బిసి నాయకులు స్థానిక కొత్త బస్టాండు ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాఖ్య సహా అధ్యక్షులు సందు శివ నారాయణ, కోశాధికారి కేతు రామసుబ్బయ్య యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ బి వెంకట రమణ రాజు, జిల్లా అధ్యక్షులు జయప్రకాష్, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కత్తి విజయ్ కుమార్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రమేష్ రాజు మరియు బీసీ సమాఖ్య కార్యవర్గ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

మండలంలోని బోయినపల్లి గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో పల్లెకి పోదాం కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ బీజేపీ జాతీయ పార్టీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పల్లకి పోదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గ్రామంలోని ప్రజల సమస్యల గురించి తెలుసుకోవడం, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించడం, లబ్ధిదారులను గుర్తించడం, అలాగే బిజెపి బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం దాదాపు 150 సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారని వారు నేసిన వస్త్రములకు సరైన గిట్టుబాటు ధర లేదని ఈ ప్రాంతంలో ఒక క్లస్టర్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని స్థానిక ప్రజలు కోరారన్నారు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు కింద అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. గ్రామంలోని వారందరికీ 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదరణ పథకంలో చేనేత కార్మికులకు చీరలు నేసే మగ్గం ఇవ్వాలని గ్రామస్తులు కోరారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం నుండి షెడ్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని వారు కోరారు. పట్టు సబ్సిడీని పునరుద్ధించాలని కోరారు. ప్రతి వీధికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పున్నగాని పాపయ్య బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ బిజెపి బూత్ కమిటీ నాయకులు పురుషోత్తం భీమిశెట్టి వెంకటయ్య జింక వెంకటసుబ్బయ్య మామిళ్ళ మోళ భీమిశెట్టి ఆంజనేయులు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు

యర్రగుంట్ల ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శప్రాయుడని ఆయన పోరాట ఫలితంగానే అన్ని హక్కులు సాధించుకోగలిగామని బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎస్. రాధాకృష్ణ, జంగం భాస్కర్‌లు అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు జయంతిని పురస్కరించుకొని స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని అల్లసాని పెద్దన సర్కిల్ నందు ఆయన జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. బిసి సంక్షేమ సంఘం నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి టెంకాయ కొట్టి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అణగారిన వర్గాల వారి హక్కుల కోసం స్త్రీల మానవత్వం కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎస్. రాధాకృష్ణ, జంగం భాస్కర్, బెస్త లక్ష్మీనారాయణ, సెల్ పాయింట్ రాజా, శ్రీనివాసులు, రామాంజనేయులు, నాగరాజు, శ్రీను, బాబు, శ్రీనివాసులు, వెంకటరాముడు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేయడంలోనే ఆనందం ఉంది

రాయచోటి ఏప్రిల్ 11 ప్రభాతవార్త



పేద ప్రజలకు సేవ చేయడంలోనే ఆనందం ఉందని రాయచోటికి చెందిన జిన్నా సేవా సంస్థ అధ్యక్షులు జిల్లా షరీఫ్ అన్నారు. సంపాదించిన సంపదలో ఎంతో కొంత నిరుపేద కుటుంబాలకు ఇచ్చి ఆదుకోవడంలోనే సంతృప్తి ఉంటుందని జిన్నా సేవా సంస్థ ఒప్పుకుంటుంది. పలు ప్రాంతాలలో ఎవరైనా అనారోగ్యానికి గురైనా రోడ్డు ప్రమాదాలు సంభవించినా సుదీర్ఘ వ్యాధిగ్రస్తులకు తమకి తోచినంత సహాయం చేసి వారికోసం సొంత నిధులతో ఏర్పాటు చేసిన అంబులెన్సు ద్వారా వైద్యశాలలకు పంపి పలువురి ప్రాణాలు కాపాడుతున్నారు. ఈ నేపథ్యంలో గాలివీడు మండలానికి చెందిన పేద కుటుంబంలో ఇంటి యజమాని కూలి పని చేసుకుంటు జీవనం కొనసాగించే తరుణంలో కుమార్తె వివాహం నిశ్చయించడంతో ఆ కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని కుటుంబ సభ్యులు జిన్నా సేవా సంస్థకు ఆశ్రయించగా సంస్థ అధ్యక్షులు జిన్నా షరీఫ్ ఆడబిడ్డ వివాహానికి బియ్యం, సరుకులు, ఆర్థికసాయం అందించారు.

## సామాజిక దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే

ఎడ్యుకేషన్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న పేర్కొన్నారు జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి,వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకుడు సెమీవుల్లా, పిడియస్ యు జిల్లా నాయకుడు మహేష్, కమల్ భాష,జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల పక్షపాతి నల్లారి కుటుంబం



మార్కెట్ కమిటీ చైర్మన్ మాలతిని శాలువాతో సన్మానిస్తున్న శాసనసభ్యులు

పీలేరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

ఆది నుండి మహిళలకు దళితుల పక్షపాతిగా నల్లారి కుటుంబం అభివృద్ధి చేసేందుకు ముందుకు వెళుతున్నదని నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన మాలతి అన్నారు శుక్రవారం ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అలాగే మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆదరణతో అనుదినం నల్లారి కుటుంబంతోని పెనవేసుకుంటూ తమకు తోడ్పాటు అందిస్తున్నారని మాలతి అన్నారు. అదేవిధంగా శాసనసభ్యులతో పాటు వారి సతీమణి తనుజా రెడ్డి గత ఎన్నికలలో కుల మతాలకతీతంగా ముఖ్యంగా దళిత మహిళలను తోడు పెట్టుకుని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు . ప్రతి గ్రామం తిరగడంలో వారికి సహాయ సహకారాలు అందించడంలో ముందుంటున్నదని ఆమె అన్నారు. ఏదేమైనప్పటికీ నల్లారి కుటుంబాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేసి ముందుకు వెళుతున్న కుటుంబాలకు ప్రతినిత్యం రుణపడి ఉంటామని ఆమె అన్నారు.

## రెండవ రోజు ఎన్ఎంయు నాయకులు నిరసన

మైదుకూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



ఎన్ఎంయుఏ ఆధ్వర్యంలో రెండవ రోజు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆర్టీసీ డిపోలో జరుగుతున్న సమస్యలపై గేట్ ముందర జెండాలతో నిరసన తెలిపారు. రెండు రోజులు తలపెట్టిన డిపో సెక్రటరీ రాయుడు ఆధ్వర్యంలో కార్మికులతో గేట్ మీటింగ్ జరిపారు. ఈ గేట్ మీటింగ్ నందు ఎక్కువ సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని నిరసన తెలియజేస్తూ ఉద్యోగ భద్రత సర్కులర్ వెంటనే అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ ఎస్.నాగరాజు,జి సి ఎం రెడ్డి, గ్యారేజ్ సెక్రటరీ వైఎస్ రెడ్డి, ఎస్. గురువి రెడ్డి, బి బి నారాయణ, పి. ఒబన్న, కె వి ఎస్ రావు, ఆర్టీసీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భ్రూణ హత్యలు, చట్టరీత్య నేరం

తొండూరు ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):



మండలంలోని ఇనగలూరు గ్రామం 2వ అంగన్వాడీ కేంద్రంలో లింగ వివక్షత నిర్మూలన చట్టంపై అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమమునకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి హెల్త్ ఎడ్యు కేటర్ మల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడ,మగ మధ్య లింగ వివక్షత సమాజ శ్రేయస్సు కు మంచిది కాదని ,ఆడ పిల్లల పై లింగ వివక్షత దుర్మార్గమని,స్కానింగ్ ద్వారా ఆడ పిల్ల అని తెలుసుకొని భ్రూణ హత్యలకు పాల్పడటం "గర్భస్థ పూర్వ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల ప్రక్రియ నిషేధ ప్రకారము నేరమని తెలిపారు. అక్రమ భ్రూణ హ త్యలు ప్రోత్సహించిన వారికి, చేయించుకున్న వారికి, చేసిన వారికి చట్టరీత్య నేరం. కావున ప్రజలందరూ ఈ విషయాన్ని గుర్తించుకొని లింగ వివక్షత లేని సమాజాన్ని నిర్మించడం లో క్రియా శీలక పాత్ర పోషించి ఆడ పిల్లల మనుగడను ప్రోత్సహించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో సీ.హెచ్. ఓ శిరీష ,సచివాలయం ఆరోగ్య మిత్ర గౌరీ,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన

ఎడ్యుకేషన్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డీడీయూజీకేవై పథకం కింద సీడాప్ సౌజన్యంతో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ద్వారా గ్రామీణ ప్రాంత 18 నుండి 32 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు అందిస్తున్నట్టు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రీజినల్ కోఆర్డినేటర్ ఎన్ సుబ్బరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు వసతి, భోజనం మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి. అందుబాటులో ఉన్న శిక్షణ కోర్సులు ఎలక్ట్రానిక్స్ రంగంలో ఫీల్డ్ టెక్నీషియన్ - కంప్యూటింగ్ మరియు పెరిఫెరల్స్ (అర్హత: పదో తరగతి / ఐటీఐ / డిప్లొమా) హెల్త్ కేర్ సెక్టార్ రంగంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (అర్హత: ఇంటర్మీడియట్ / ఏఎన్ఎమ్ / జీఎన్ఎమ్) సాఫ్ట్వేర్ సెక్టార్ రంగంలో జూనియర్ సాఫ్ట్‌వేర్ వెబ్ డెవలపర్ (అర్హత: డిగ్రీ / బీటెక్) బ్యూటీ అండ్ వెల్నెస్ సెక్టార్ రంగంలో బ్యూటీ థెరపీ (అర్హత: పదో తరగతి). శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు ప్రభుత్వం గుర్తించిన సర్టిఫికేట్, ప్రాక్టికల్ శిక్షణ, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి మరియు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఈ అవకాశాన్ని గ్రామీణ యువత వినియోగించుకోవాలని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థ కోరుతోంది. నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్, కడప. ఫోన్ నంబర్లు: 90630 82227 / 99664 48807. సంప్రదించాలని కోరారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

లక్కిరెడ్డిపల్లి; ఏప్రిల్ 11, ప్రభాతవార్త



నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విజయ భాస్కర్ పేర్కొన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా లక్కిరెడ్డిపల్లి లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసి వారి జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయుడు సుబ్రమణ్యం బిజెపి సీనియర్ నాయకుడు కృష్ణ గంగయ్య బసయ్య రవి గంగాధర్ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

ముద్దనూరు, ఏప్రిల్ 11, ప్రభాత వార్త:



పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తపించిన మహనీయుడు స్వర్గీయ జ్యోతిరావు పూలే అని స్మరించారు. ఈ కార్యక్రమంలో ఆగుటూరు రమేష్, గోపాలకృష్ణయ్య, చెన్నకేశవరెడ్డి, బాలయ్య, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకోదండరామస్వామి వార్షికోత్సవం

రామసముద్రం ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండలంలోని ఆర్. నడింపల్లె గ్రామ పంచాయతీ రాగిమానుగడ్డలో వెలిసిన శ్రీకోదండరామస్వామి వార్షికోత్సవం శుక్రవారం ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు ఆలయ శుద్ధి చేసి అభిషేకాలు, శాంతి హోమాలు నిర్వహించి పలు రకాల పుష్పాలతో అలంకరణ, వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి వార్షికోత్సవంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించారు.ఆలయ అర్చకులు స్వామివారిని దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామపెద్దలు, గ్రామస్థులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## 2వ రోజు కొనసాగిన గేట్ ధర్నా

జమ్మలమడుగు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:





ఎన్ఎంయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం 2వ రోజు గేట్ ధర్నా కార్యక్రమం ఎన్ఎంయూఏ జమ్మలమడుగు డిపో కార్యదర్శి కె.శివుడు ఆధ్వర్యంలో దిగ్విజయంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీసీఎస్ డిలీకెట్ కాంతయ్య, రీజనల్ కమిటీ మెంబర్ శ్రీనివాసులు, గ్యారేజీ కార్యదర్శి ఎస్.ఎం.వలీ, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏపీ బీసీ సంక్షేమ రాష్ట్ర కార్యదర్శిగా మల్లిక

మదనపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త





జనసేన పార్టీ స్థాపించినప్పటి నుండి మదనపల్లె నియోజకవర్గంలో పార్టీలో నిస్వార్థంగా పనిచేసి తన గళం వినిపించినందుకు గానూ తన సేవలను గుర్తించి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య మదనపల్లె జనసేన వీర మహిళ చామంచుల మల్లికను అంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు అందించారు. ఈ మేరకు శుక్రవారం బెంగళూరు రోడ్డులోని ప్రెస్ క్లబ్ నందు బిసి నాయకులు, జనసేన నాయకులతో కలసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లిక మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో తనను బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన ఆర్.కృష్ణయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో రమణ, రూప, సిద్దయ్య, కళ్యాణి, రేఖ పాల్గొన్నారు.

## మినిమం టైం స్కేల్ కోసం మంత్రికి వినతి

సిద్దవటం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆర్ట్, క్రాఫ్ట్, పీఈటీ, సం గీతం మరి కొన్ని విభాగాలలో పనిచేస్తున్న పార్ట్‌టైం టీచర్లకు మినిమం టైం స్కే ల్ మంజూరు చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను పార్ట్‌టైం టీచర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హాజీ మలింగ్, మరికొందరు నాయకులు కోరారు. అనంతపురంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం సాయంత్రం మంత్రిని నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. గత 13 ఏళ్లుగా జడ్పీ హైస్కూల్లో కాంట్రాక్టు పద్ధతిలో పార్ట్‌టైం టీచర్లుగా పని చేస్తున్నామన్నారు. మొదటి నుంచి తక్కువ వేతనంతో పని చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. పార్ట్ టైం పదాన్ని తొలగించి ఒకేషనల్ టీచర్లుగా పేరు మార్చి తమకు మినిమం టైం స్కేల్ మంజూరు చేసి న్యాయం చేయాలని మంత్రిని కోరినట్లు వారు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి ఈ విషయం విద్యాశాఖామంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా సభ్యుడు ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## 21న ఆరో తరగతి ప్రవేశ పరీక్ష

లక్కిరెడ్డిపల్లి; ఏప్రిల్ 11, ప్రభాతవార్త

ఏపీ మోడల్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశం కొరకు ఈనెల 20వ తేదీన పరీక్ష నిర్వహించాల్సి ఉండగా 20వ తేదీ పునరుత్తాన్ పండగ ఉండగా 21 తేదీకి మార్పు చేసినట్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ తెలిపారు విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి ఈనెల 21న సోమవారం 9 గంటలకు పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని ఆయన తెలియజేశారు.

## ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

### టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్

ప్రొద్దుటూరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త



బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో 198వ జయంతి సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. కుల, సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నల్లం రవిశంకర్. నాగ మునయ్య యాదవ్. సుబ్రహ్మణ్యం యాదవ్, మాడిశెట్టి ప్రతాప్, రంగన్న, సుబ్బరాయుడు. ఏసు నాథ్ రెడ్డి, సంజీవ, బుర్రి రాఘవ యాదవ్, మల్లెల వెంకటసుబ్బయ్య యాదవ్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకి అంతరాయం

పులివెందుల,ఏప్రిల్11,ప్రభాత వార్త:

పులివెందుల పరిధిలో నేడు అనగా 2 వ శనివారం ఉదయం 06.00 గంటల నుండి మధ్యాహ్నం 12:.00 గంటల వరకు 132 కె .వి. పులివెందుల సబ్ స్టేషన్ లో నిర్వహణ పనులు వున్నందున నల్లపురెడ్డి పల్లి ,ఈ కొత్తపల్లి ,సరస్వతి మైన్స్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మరియు వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును అని కావున దయచేసి ప్రజలు మరియు రైతులందరూ సహకరించ వలసినదిగా పులివెందుల రూరల్ విద్యుత్ శాఖ ఏఈ రమేష్ కోరారు.

## జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

సిద్దవటం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:

11వ పోలీస్ బెటాలియన్ నందు శుక్రవారం శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమాండెంట్ కె.ఆనందరెడ్డి పాల్గొని శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కమాండెంట్ మాట్లాడుతూ జ్యోతిబా పూలే ఒక భారతీయ సామాజిక సంస్కర్త, రచయిత మరియు పేద కార్మికులు మరియు మహిళలు సహా అందరికి సమానత్వం అన్న సమర్థకుడు. అతను హిందూ కుల వ్యవస్థ యొక్క బలమైన విమర్శకుడు. ఈ వ్యవస్థ ద్వారా ప్రజలు వేరు చేయబడి ర్యాంక్ పొందారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ డి.నాగేశ్వరప్ప, అసిస్టెంట్ కమాండెంట్‌లు ఎం.థియోఫిలాస్, కె.వెంకటరెడ్డి, బి.వెంకట శివుడు, ఆర్ఐ, ఆర్ఎస్సైలు, ఏఆర్ఎస్సైలు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

## పల్లెకు పోదాం కార్యక్రమం

సుండుపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



కేంద్ర రాష్ట్రాలు ఎన్‌డిఏ ప్రభుత్వ అదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు యస్. వి.రమణగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద గజపతి రాజు పాల్గొన్నారు. వీరు చుండుపల్లె మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిని, అంగన్‌వాడీ కేంద్రాన్ని, ఎంపీపీ స్కూల్‌ను, కొందరు లబ్ధిదారులును, సచివాలయం సందర్శించి స్వచ్ఛభారత్ కార్యక్రమం చేయడం జరిగింది. అలాగే చుండుపల్లె ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ పరిస్థితులను ఫార్మసిస్ట్‌ను అడిగి తెలుసుకున్నారు. సచివాలయం నందు రైతు భరోసా కేంద్రం నందు, కిసాన్ క్రెడిట్ కార్డు మరియు బూసార పరీక్షలు కిసాన్ సన్మాన నిధులు అర్హులు ఐన అందరు రైతులకు అందేలా చూడాలని తెలిపారు. మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామా జగదీష్, సీనియర్ నాయకులు రెడ్డయ్యాచారి అలాగే ఉపాధ్యక్షులు సుధాకర, సీనయ్యసెట్టి. వెంకట్రామ రాజు, రాజేంద్రరాజు, రెడ్డయ్యరాజు యస్. నందకుమార్ పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావు పూలె జయంతి వేడుకలు

రామసముద్రం ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మండలం కార్యాలయంలో ఎంపిడిఓ భానుప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతి రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి జ్యోతి రావు పూలె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ అక్షరం ద్వారానే అణగారిన వర్గాలు అభివృద్ధి చెందుతాయని నమ్మి, వారి అభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే, నీటి సంక్షోభం పరిష్కారానికి ఉద్యమాలు చేసిన గొప్ప ఆలోచనాపరులు. సామాజిక సమా నత్వం, మహిళా సాధికారత, విద్యాభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేసిన బ హుముఖ వ్యక్తిత్వం జ్యోతిరావు పూలే గారిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పిడిఓ భానుప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసి స్టెంట్ రమాదేవి, టైపిస్ట్ శాంతి, మహేంద్ర, సుమతి,రామ్మూర్తి, బిసి నాయకులు పూజారి గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కంచుకోటలో జయన్నకు పుష్పాభిషేకం

తంబళ్లపల్లె ఏప్రిల్ 11 ప్రభాతవార్త ః



సమస్యలను వింటున్న జయచంద్ర రెడ్డి

మండలం దిగువపాలెం పంచాయతీ చింతల రేవుపల్లె టిడిపి ఆవిర్భావం నుండి ఆ పార్టీకి కంచుకోటగా పేరుంది. గురువారం చింతలరేవుపల్లి గ్రామస్తులు తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి కి పుష్పాభిషేకంతో ఘన స్వాగతం పలికారు. ఈ గ్రామంలోని ప్రతి సమస్యను తన ఇంటి సమస్యగా తీసుకొని వంద శాతం పరిష్కారానికి శాయశక్తుల కృషి చేస్తానని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కి అండగా నిలిచిన చింతలరేవుపల్లె ను ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ప్రతి సమస్యపై అధ్యయనం చేశామని శుక్రవారం ఇంచార్జ్ మంత్రి బి.సి జనార్దన్ రెడ్డి, జిల్లా మంత్రి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి కార్యకర్త తంబళ్లపల్లె అభివృద్ధికి నేను చేస్తున్న కృషికి చేయూతనిచ్చి కలసి రావాలని కోరారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, యువ నాయకులు నాగేంద్ర నాయుడు, జైపాల్ నాయుడు, చెరువు సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, మలికొండ, శ్రీరాములు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ నూతన కార్యవర్గం ఎన్నిక

బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 11 ప్రభాత వార్త



బద్వేలు, గోపవరం మండలాలకు సంబంధించి శుక్రవారం శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఆవరణలో విశ్వహిందూ పరిషత్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం బద్వేలు ఖండ ఆర్ఎస్ఎస్ సంఘచాలక్ రామకోటి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మంపై ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని హిందూ దేవాలయాలపై ప్రభుత్వం పెత్తనం చేస్తూ ఆదాయాన్ని ఇష్టమొచ్చిన రీతిలో ఖర్చు పెడుతూ హిందూ ధర్మానికి తీరని ద్రోహం చేస్తున్నదన్నారు. అనంతరం జరిగిన కమిటీ ఎన్నికలో విశ్వహిందూ పరిషత్ బద్వేలు, గోపవరం మండల అధ్యక్షులుగా పెరుగు వెంకటయ్య, పత్తిపాటి నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

సుండుపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి తిమ్మసముద్రం మాజీ ఎంపీటీసీ సభ్యుడు మోహన్ బాబు నాయుడు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకుడు శివరాం నాయుడు మండల టిడిపి బీసీ నాయకులు పాల్గొన్నారు.

# అయోధ్య రామ..కోదండ రామా... ఏమిటీ... కళ్యాణ వైభోగం..





**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం ప్రాంగణం మొత్తం రంగురంగుల విద్యుత్ దీపాలతో ఒంటిమిట్టకు తరలివచ్చిన అయోధ్య" అన్నట్టు శోభను సంతరించుకుంది. ఏకశిలానగరంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా టీటీడీ ఎలక్ట్రికల్, గార్డెన్ విభాగాలు చేపట్టిన పుష్పాలంకరణ, విద్యుత్ దీపాలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆలయ సముదాయం, కళ్యాణ వేదిక వద్ద అద్భుతమైన ట్రస్ లైటింగ్‌తో ఏర్పాటు చేశారు.దేవాలయం, కళ్యాణ వేదికలను కలుపుతూ రహదారుల వద్ద వివిధ దేవతామూర్తులతో కూడిన 10 పెద్ద, 30 చిన్న విద్యుత్ కటౌట్లు ఏర్పాటు చేశారు. ఇందులో లక్ష్మీ వెంకటేశ్వర, సీతా రామ, శ్రీరామ పట్టాభిషేకం, మహా విష్ణువు, విశ్వరూపం, దశావతారాలు వంటి పెద్ద కటౌట్లు ఉన్నాయి. అదేవిధంగా అష్టలక్ష్ములు తుంబురుడు అన్నమాచార్యులు వంటి చిన్న కటౌట్లు ఏర్పాటు చేశారు. గోపురం దీపాలంకరణ, ప్రాకారం చుట్టుపక్కల దీపాలంకరణ, శ్రీవేంకటేశ్వర స్వామి త్రీ డైమెన్షనల్ దీపాలంకరణ, ఆలయం వద్ద ఒకటి, కళ్యాణ వేదిక వద్ద మరొకటి విద్యుత్ డైమండ్ కిరీటాల నమూనా భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. దాదాపు 100 మంది కార్మికులు ఈ విద్యుత్ అలంకారాలను తయారు చేయడానికి నెల రోజుల పాటు రాత్రింబవళ్ళు శ్రమించారు. ఈ ఏర్పాట్లను ఎస్ఈ ఎలక్ట్రికల్ వెంకటేశ్వరులు ప్రత్యక్ష పర్యవేక్షణలో డీఈలు రవిశంకర్ రెడ్డి, సరస్వతి ఆధ్వర్యంలో డెప్యూటీ ఈఈ వెంకటరత్నం, ఏఈ రాజేష్, దొరైరాజ్, వారి బృందం ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు విద్యుత్ దీపాల అలంకరణ చేశారు.

# మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే : కలెక్టర్

**రాయచోటి ఏప్రిల్ 11ప్రభాత వార్త**



అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడలే స్ఫూర్తిగా పయనిద్దామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శుక్రవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోమహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి కలెక్టర్, జేసి, డిఆర్ఓ, అధికారులు, వివిధ బిసి సంఘ నాయకులు ప్రతినిధులు పూలమాల, పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కుల వివక్షత పై పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ప్రభుత్వపరంగా ఘనంగా నిర్వహించుకుంటున్నా మన్నారు. మహిళల అభ్యున్నతి కోసం స్త్రీ విద్యకు పాటుపడిన గొప్ప సంస్కర్త. స్వయంగా తన భార్యకు చదువు చెప్పించి, టీచర్ గా పని చేయించి బాలికల విద్యకు కృషి చేశారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మహిళా సాధికారత కొరకు ఆయన ఎనలేని కృషి చేశారు. తద్వారా మహాత్మ అనే బిరుదు పొందారు. రైతు ఎదుర్కొంటున్న దీనస్థితిని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి. ఆయన ఆశయాలను, విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి అట్టడుగు, వెనుకబడిన వర్గాల వారందరూ బాగా చదువుకొని, జీవితంలో మంచిగా ఎదిగి అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను, ఆదర్శాలను వివరించారు. అనంతరం బిసి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి నిమిత్తం 707 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పునమొత్తంగా రూ.14.14 కోట్ల రాయితీ మెగా చెక్కును కలెక్టర్ లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి సురేష్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్. జయసింహ, జిల్లా బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు దివిటీ పద్మ యాదవ్ ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# కల్యానం కమనీయం



**గాలివీడు, ఏప్రిల్ 11(ప్రభాతవార్త):**

గాలివీడు మండలంలోని పూలికుంట పంచాయతీ రెడ్డివారిపల్లెలో శుక్రవారం శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కళ్యానం కదు రమణీయంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని వేదపండితులు సుబ్రమణ్యంశర్మ, కుమారశర్మలచే రాములోని కళ్యానం నిర్వహించారు. పుచ్చ ఓబుల్ నరసింహారెడ్డి దంపతులు రాములోరికి పట్టువస్త్రాలు ఇతర సామాగ్రిని అందజేశారు. ఈ కళ్యాణోత్సవములో గ్రామస్తులందరూ విరివిగా పాల్గొనడం జరిగింది. భక్తాదులు రాములోరికి కాయ కర్పూరం సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దంపతులు పార్థసారథిరెడ్డి, సులోచనమ్మ, హరినాథరెడ్డి, మొరార్జీ, కొండారెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టం బిల్లును రద్దు చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**మదనపల్లె, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

ముస్లింలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టం బిల్లును వెంటనే రద్దు చేయాలని శుక్రవారం ముస్లింలు పెద్దఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బెంగుళూరు బస్టాండు నుంచి సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి వక్ఫ్ చట్టసవరణ బిల్లును ఎత్తివేయాలని నినాదాలు చేశారు. ప్లాకార్డులు చేత పట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ దేశంలో కోట్లాది మంది ముస్లింల మనోభావాలను దెబ్బతీసేందుకే వక్ఫ్ సవరణ చట్టం బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కూటమిలో భాగస్వామ్యమైన టిడిపి, జనసేన పార్టీలు వక్ఫబిల్లుకు మద్దతు ఇవ్వడం చారిత్రాత్మక తప్పిదం అన్నారు. బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీరికి మద్దతుగా వీసికే పార్టీ, బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ తన అనుచరులతో కలసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్‌సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రెడ్డిసాహెబ్ ర్యాలీలో పాల్గొని బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం బెంగుళూరు బస్టాండులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజసంపద మాజీ ఛైర్మెన్ షమీంఅస్లాం, వైసిపి రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ ఎస్ఎ.కరీముల్లా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎస్‌కె.బాషా, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారికి విశేష పూజలు.

**చిట్వేలి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**

పాత చిట్వేలిలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి అర్చకులు మృత్యుంజయ విశేష పూజలు నిర్వహించారు.ప్రత్యేక అలంకారం,అభిషేకం,పూజాది కార్యక్రమాలతో అమ్మవారిని చూడముచ్చటగా అలంకరించారు. రాహుకాల పూజలు నిర్వహించారు. భక్తుల కోర్కెలను తీర్చే కొంగుబంగారిని శ్రీ భద్రకాళి అమ్మవారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు.తదుపరి మహిళలు సామూహిక కుంకుమార్చన చేపట్టారు.ఆలయ పెద్దలు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

## రోజువారీ 4.50 లక్షల లీటర్ల పాలు సేకరణ

### బిఎంసియు ఉద్యోగుల శిక్షణలో క్వాలిటీ హెడ్ సంగయ్య



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న క్వాలిటీ హెడ్ సంగయ్య

**పీలేరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

బిఎంసియుల ద్వారా రోజువారీ 4.50 లక్షల లీటర్ల పాలను సేకరిస్తున్నట్లు క్వాలిటీ హెడ్ సంగయ్య తెలిపారు. నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్ (ఎన్.డి.డి.బి) ఆధ్వర్యంలో శ్రీజ డైరీ పీలేరు ప్రాంత బిఎంసియు సిబ్బంది, క్షేత్ర సహాయకులు, క్వాలిటీ కెమిస్టులకు శుక్రవారం పీలేరు వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో ఆహార భద్రత నిర్వహణ, నియంత్రణలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమంలో సిబ్బందికి ప్రధానంగా ఆహార భద్రత, నిర్వహణ, స్వచ్ఛత, పరిశుభ్రతా పద్ధతుల పట్ల బిఎంసి సిబ్బందికి అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానంగా పాల నాణ్యత, ఉత్పత్తి, భద్రతలపై మార్గదర్శకాలను తెలియజేశారు. అదేవిధంగా ఆహార ప్రయోగశాల, అధ్యయనాల భద్రత, సమగ్రతల గురించి అవగాహన కల్పించారు. బిఎంసియుల్లో పనిచేసే సిబ్బందికి వ్యక్తిగత శుభ్రత, విధి నిర్వహణలో జాగ్రత్తలు, సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా బిఎంసియులో పాల సేకరణ పద్ధతులు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణల గురించి కూడా వారికి వివరించారు. అలాగే పాడి పరిశ్రమల్లో ఉష్ణోగ్రతల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రతా నియమాల గురించి కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు, కలికిరి, కెవి పల్లి వెలుగు మండల సమాఖ్య ఏపీఎంలు జోహర్ బాష, దేవసేన, అనూరాధ, శ్రీజ డెయిరీ తిరుపతి జోనల్ హెడ్ శేఖర్ రెడ్డి, ఏటలు శివకుమార్, అమరలింగా రెడ్డి, క్వాలిటీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు యుగంధర్, వెంకట్రామిరెడ్డి, ఏరియా సూపర్వైజర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## సాలికట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపు

**వాల్మీకిపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

తితిదే ఆధ్వర్యంలోని స్థానిక శ్రీ పట్టాభిరాముడి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజైన శుక్రవారం చక్రస్నానం 60 ఏళ్ల తరువాత శ్రీరాముడి గరుడపుష్కరిణిలో అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నిత్యసేవలు అనంతరం తిరుచ్చిలో స్వామివారు ఊరేగుతూ తిరుమాడ వీధుల్లో వసంతోత్సవాలను నిర్వహించారు. తదుపరి 11 గంటలకు మంగళ వాయిద్యాల నడుమ స్వామివారు శ్రీవారి గరుడ పుష్కరిణి వద్దకు వెళ్లి పుష్కరిణిలోని మధ్య మండపంలో స్వామివారిని అధిరోహింపచేశారు తదుపరి వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా స్నపన తిరుమంజన సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అశేష భక్తజనం నడుమ గరుడ పుష్కరిణిలో చక్రస్నానం నిర్వహించారు. చక్రస్నానం అనంతరం భక్తులు పెద్దఎత్తున పుష్కరిణిలో స్నానాలు ఆచరించారు. తదుపరి రాత్రి 7 గంటలకు విశేషాలంకృతుడైన సీతా సమేత శ్రీరాముడు హంస వాహనాన్ని అధిరోహించి మాడవీధుల్లో ఊరేగారు. అనంతరం రాత్రి 10 గంటలకు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ధ్వజపరోహణం కార్యక్రమాన్ని నిర్వహించడంతో స్వామివారి వాహనసేవలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో తితిదే వేదపండితులు తితిదే స్థానిక ఆలయాల డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ధర్మపథం ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, క్రిష్ణ స్వామి భట్టార్, బాషి కాచార్యులు, తితిదే అధికారులు కృష్ణమూర్తి, నాగరాజు, భక్తులు, రామమాల దీక్షా స్వాములు తదితరులు పాల్గొన్నారు.



శ్రీరాముని గరుడ పుష్కరణి

## గర్భవతులకు బాలింతలకు పరిశుభ్రతపై అవగాహన



గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ వై పద్మజ.

**రామాపురం: ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

మండలం లోని చిట్లూరు సెక్టార్ లోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం బాలింత గర్భవతులకు పరిశుభ్రతపై లక్కిరెడ్డిపల్లి సిడిపిఓ వై పద్మావతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 8 నుంచి 22 వరకు పౌష్టిక ఆహారం కార్యక్రమం లో భాగంగా పై. గర్భవతులకు బాలింతలకు పరిశుభ్రమైన ఆమె చర్చించారు. కలంచారం, శిశువుల కు ఇన్ఫెక్షనను నివారించ డానికి తల్లులు చేతుల బాగా శుభ్రంగా కడుక్కొని పిల్లలకు ఆహారం అందించాలన్నారు. కిషోర్ బాలికలు గర్భవతులు రక్తహీనత పడకుండా ఉండాలని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు తీ. సుజాత రెడ్డి. అరగనవాడీ వర్కర్ల. గర్భవతులు తల్లులు. కిషోర్ బాలికలు. పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం



**రామాపురం: ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

మండలంలోని నలగుట్టపల్లె పాత పల్లెలో శుక్రవారం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా పెంచలరెడ్డి, చెన్నారెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సీతారాములకు వారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు రాత్రికి కార్యక్రమం సీతారాముల భజ భజంత్రి లా తో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పానకాల ప్రసాదాలు వడపప్పు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## మిట్స్‌లో ఏఐ రంగంపై అవగాహన సదస్సు



**కురబలకోట ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు ఐ సి టి అకాడమీ వారి ఆధ్వర్యంలో మైక్రోసాఫ్ట్ అజూర్ ఎంజినీర్ అసోసియేట్ అనే అంశం పై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ రాజలక్ష్మి, సీనియర్ డేటా సైంటిస్ట్, ట్రీడో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, వేలూరు పాల్గొన్నారు. కార్యక్రమంలో రాజలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులు మైక్రోసాఫ్ట్ అజూర్ లోని కాగ్నిటివ్ సర్వీసెస్, కంప్యూటర్ విజన్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, బాట్ సర్వీసెస్ మరియు మెషీన్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలపై అవగాహన పొందారు. హ్యాండ్స్ఆన్ సెషన్ల ద్వారా వారు ప్రత్యక్షంగా ప్రాజెక్టులు చేయడం ద్వారా ప్రాక్టికల్ అనుభవాన్ని పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమం లో వివరించారు. ఈ కార్యక్రమం లో పాల్గొనిన అధ్యాపకులకు సర్టిఫికేట్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ పద్మ , శాయిాజ్ అహమద్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి జన్మదినోత్సవ వేడుకలు

**పులివెందుల, ఏప్రిల్11, ప్రభాతవార్త:**



పట్టణంలోని కోతి సమాధి సమీపంలో ఉన్న శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం అయ్యప్పస్వామి జన్మదినోత్సవం సందర్భంగా ఆలయ నిర్వాహకుడు, గురుస్వామి వెంకట్రామిరెడ్డి అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున 5గంటల నుండి పంచామృతాభిషేకంతోపాటు తోమాల అలంకరణ, విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. అయ్యప్పస్వామి ఉత్సవ మూర్తికి మహా కుంభ నివేదన సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. సాయంత్రం 6గంటలకు భక్తిశ్రద్ధలతో స్వామియే శరణం, అయ్యప్ప స్వామి శరణం అంటూ భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందించారు

## ప్రజాసేవలో ప్రభుత్వం

### నూతన భవనానికి భూమిపూజ

**నిమ్మనపల్లె, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఎల్లవేలల ప్రజాసేవకే కట్టుబడిపనిచేస్తుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో నూతనంగా రూ.50లక్షలతో మంజూరైన బిల్డింగ్‌కు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికి అన్ని విధాలుగా ఆదుకోవాలని సిఎం తపన అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పరమేశ్వర్‌రెడ్డితో మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వాసుపత్రికి తక్షణమే తాత్కాలిక ఓ వాచ్‌మెన్‌ను నియమించేందుకు మండలంలో ఓ ప్రతిపాదనను తయారు చేసి జిల్లా అధికారులకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ, ఎంపిడిఓ పరమేశ్వర్‌రెడ్డి, ఆర్ఐ రెడ్డిప్రసాద్, ఎలక్ట్రికల్ ఇంజనీరు నాగరాజు, ఏపిఎం మురళి, సిసి ఈశ్వర్‌ప్రసాద్‌రెడ్డి, ఏపిఓ రమేష్, వ్యవసాయ అధికారి మురళి, మండల, గ్రామ స్థాయి అధికారులు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు., అనంతరం మండలానికి కళ్యాణ మండపం నిర్మించేందుకు స్థల సేకరణకు పలుచోట్ల స్థలాలను ఎమ్మెల్యే తనిఖీ చేశారు.



ఎంపిడిఓతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

## న్యాయవాద బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కుల ప్రాతిపదికన రిజర్వేషన్లు చెల్లవు

### (సుప్రీం కోర్టు స్పష్టీకరణ)

**బద్వేలు లీగల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

న్యాయవాద బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కుల ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా నిరాకరించింది. ఈ అంశం చాలా సున్నితమైనదని, తగినంత డేటా లేకుండా రిజర్వేషన్లు కల్పించడానికి వీలులేదని, మహిళలకు సీట్లు రిజర్వ్ చేయడం వేరే విషయమని బార్ అసోసియేషన్ సభ్యులను కులాల ప్రాతిపదికన విభజించడాన్ని రాజకీయం చేయడం తాము అనుమతించబోమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎస్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొనింది. బెంగుళూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ అడ్వకేట్స్ ఫర్ సోషల్ జస్టిస్ అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం విచారించి ఈ తీర్పును వెలువరించింది.

## జిల్లాలో అర్హులందరికీ ఇల్లు, పెన్షన్లు మంజూరు

### ప్రజాదర్బార్ లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు, పెన్షన్లు మంజూరు చేసి పేదల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అనర్హులందరికీ ఇల్లు, పెన్షన్లు మంజూరు చేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన పేదలు ఎవరైతే ఉన్నారో వారందరికీ ఇల్లు, పెన్షన్లు మంజూరు చేసి పేదలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. హౌసింగ్ స్కీమ్ నూతన విధి విధానాల ద్వారా పట్టణ ప్రాంతాలలో ఉన్న వారికి రెండు సెంట్లు, రూరల్ ప్రాంతాల్లో ఉన్న వారికి మూడు సెంట్ల చొప్పున ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల వరకు డబ్బులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించడం జరిగింది.

## కోలాహలంగా శ్రీరామ నవమి వేడుకలు



**సుండుపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**

మండలం పరిధిలోని పెద్దబలిజపల్లి గ్రామంలో కోలాహలంగా శ్రీ రామ నవమి ఉత్సవాలలో భాగంగా మధ్యాహ్నం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామస్తులు అందరూ కలిసి అన్నదాన కార్యక్రమం చేపట్టినట్టు రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు తెలియజేశారు. అనంతరం సుండుపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు నంద్యాల రామయ్య మాట్లాడుతూ రాత్రి కి రథంపై శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాముల వారి విగ్రహాలతో ఇంటింటికీ ఊరేగింపుగా కోలాటం వారి బృందంతో నృత్యాలు చేస్తూ బానసంచాలు, డప్పువాయిద్యాలతో వివిధ రకాల సాంస్కృతి కా కార్యక్రమాలు సాంప్రదాయ పద్ధతిలో అంగరంగ వైభవంగా గ్రామపెద్దలు మరియు గ్రామస్థులందరి సమక్షంలో ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు, వెంకట సుబ్బయ్య, రెడ్డి చర్ల సిద్ధయ్య, నంద్యాల సిద్ధయ్య, జనార్ధన్, వెంకటయ్య, నాగరాజు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సాయి నాధునికి పూజలు

**లక్కిరెడ్డిపల్లి; ఏప్రిల్ 11, ప్రభాత వార్త**



మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శిరిడి సాయిబాబా కి గురు పౌర్ణమి పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు చుట్టూ ఉన్న ప్రాంతాల వారికి శిరిడీ సాయిబాబా మందిరంలో అన్నవర కార్యక్రమంలో నిర్వహించారు కార్య నిర్వాహకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2ఠ25 ప్రారంభం

**కురబలకోట ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

అంగల్లు సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సు 2ఠ25 ఘనంగా ప్రారంభమైంది అని కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి తెలిపారు,ఈ సదస్సు ప్రారంభ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్తలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా డా. ఎ. మోరళీ కృష్ణ గారు, డీన్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లానింగ్), ॥గి తిరుపతి నుండి విచ్చేసి, నూతన విద్యా విధానాలు, శాస్త్రీయ దృష్టికోణం, పరిశోధనలో కొత్త దిశలపై విలువైన అభిప్రాయాలను వెల్లడించారు.అదే విధంగా, డా. ఎస్. విశ్వనాథ రాజు, సీనియర్ ప్రొఫెసర్, JNTU హైదరాబాదు - జగిత్యాల నుండి హాజరై, యువతకు గల శక్తి, భవిష్యత్తు లక్ష్యాల ను చేరుకునే విద్యావిధానాల అవసరాన్ని వివరించారు.డా. పి. రాజరాజేశ్వరి, అసోసియేట్ ప్రొఫెసర్, కంప్యూటర్ సైన్స్ విభాగం, జుగి తమిళనాడు నుండి విచ్చేసి, విద్యార్థులు పరిశోధన రంగంలో చేసే పాత్ర, ప్రపంచ స్థాయిలో ఉన్న అవకాశాలపై ప్రేరణాత్మకంగా ప్రసంగించారు.కళాశాల ఛైర్మన్ ఎం. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల లో ఇలాంటి కాన్ఫరెన్స్ జరగటం ఆనందం గా వుంది అని, ఇలాంటి కాన్ఫరెన్స్ ప్రతి సంవత్సరం నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో దేశం నలుమూలల నుండి వచ్చిన విద్యావేత్తలు, పరిశోధకులు, పీజీ విద్యార్థులు పాల్గొని వివిధ అంశాలపై పరిశోధనా పత్రాలను ప్రదర్శించారు. ముఖ్యంగా ఎమోషనల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ ఇంటెలిజెన్స్, సస్టైనబుల్ డెవలప్‌మెంట్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ తదితర అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి, కళాశాల ఛైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి, వివిధ కళాశాల ల నుంచి విచ్చేసిన విద్యావేత్తలు, పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

